# రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం**

**సన్నడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్**

**యాసంగికి అనురాధ కార్తెలో నార్లు పోయాలి**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**రామగుండం జోర్దార్ ప్రతినిధి:**

నవంబర్ 12 :రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. అంతర్గాం మండలం వీసంపేట్ పోట్యాల ,సోమనపల్లి,మంగళవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు.
ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు.
ఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపూర్ గ్రామానికి సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకున్న గ్రామస్థులు

**-ఐలాపూర్ నుండి సర్వాయి వరకు తారు రోడ్డు నిర్మించాలి,**

**రానున్న సర్పంచ్,ఎంపిటిసి, ఎన్నికలను కూడా బహిస్కరిస్తా**

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఐలాపూర్ గ్రామస్తులు సవాల్**

**మా డిమాండ్లు నెరవేస్తేనే జనగణ మన కుటుంబ సర్వేకి సహకరిస్తాము**

**-మా ఓట్లు కావాలి మీకు మరి ఐలాపూర్ గ్రామాన్ని ఎందుకు అభివృద్ధి చెయ్యరు**



**ఏటూరునాగారం, జోర్దార్(శ్యామ్ )**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఐలాపూర్ గ్రామంలోకి 3వ రోజు సర్వేకీ వచ్చిన ఎన్యూమరేటర్,ఎపిడి మరియు ఐలాపూర్ స్పెషల్ అధికారులకు ఐలాపూర్ గ్రామస్థులు అడ్డుకున్నారు ఈసందర్భంగా మల్లెల లక్ష్మయ్య మాజీ సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామం భారత రాజ్యాంగ గేజిట్ లో 5వ షెడ్యూల్డ్ ఉన్నప్పటికీ ట్రైబల్ చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహారించటం బాధకారం,ప్రజలు ఎన్నుకున్నా ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ప్రజలకు మౌలిక సౌకర్యాలు కలిపించకుండా దొడ్డిదారి సర్వేలు నిర్వహించి ఓట్లేసిన ప్రజలను పక్కతోవా పట్టిస్తున్నారు అలాగే మా రోడ్డు నీ కూడా పక్కదారి పట్టించి కుర్చీలకు పరిమితం అవుతున్నారు మా ఓట్లు కావాలి కానీ అభివృద్ధికి మమ్మల్ని దూరంగా ఎందుకు ఉంచుతున్నారు మేము కొనే ప్రతి వస్తువు నుంచి సర్వీస్ టాక్సీ,జీఎస్టీ రూపంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చేరుతలేవా...? మాకు రోడ్డు కావాలని ప్రతి అధికారికి వేయిల వినతి పత్రాలు ఎన్ని ఇచ్చిన మాకు రోడ్డు నిర్మించలేని పరిస్థితి కాబట్టి మా గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు భారతదేశ ప్రదాన మంత్రిలు రావాలి మా గ్రామానికి తార్ రోడ్డు రాతి శీల పలకతో శంకుస్థాపన చెసి రోడ్డు పనులను ప్రారంభించే వరకు ఈ తెలంగాణా రాష్ట్రము చేపట్టిన కుటుంబ సర్వేను జరగనివ్వము మరియూ రానున్నా సర్పంచ్,ఎంపిటిసి,ఎంపిపి, జెడ్పిటిసి ఎన్నికలను కూడా బహిస్కరిస్తామని షేడ్యూల్డ్ తేగా ఐలాపూర్ గ్రామస్తులము రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోడె సుధాకర్,వెంకటయ్య,మల్లేష్ బాలయ్య ,చంద్రయ్య వెంకటేష్, సూర్యం,సమ్మయ్య కొమరం భీమ్ యూత్ లక్ష్మీనారాయణ,శివకుమార్ సధానందం, సురేష్ అన్వేష్,లడ్డు ,రాజేష్,రవి సావిత్రి,అరుణ,పద్మ, లక్ష్మి,రజిత,మరియు గ్రామస్తులందరు పాల్గొన్నారు.

# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు అండగా నేనున్నా

**ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంబంధించిన**

**22 కోట్ల రూపాయలు త్వరలో మంజూరు కానున్నాయి**

**ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్**





**రామగుండం జోర్దార్ ప్రతినిధి :**

నవంబర్ 12:పాలకుర్తి మండలం వెంనూర్ గ్రామంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం రామగుండం ఎమ్మెల్యే వెంనూర్ గ్రామంలో పర్యటన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో అనేక అవకతవకలు జరిగినవి, ఆ సందర్భంలో పొట్యాల, ముర్మూర్, మద్దిర్యాల, వెంనూర్, కుక్కల గూడురు,ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన ప్రతి కుటుంబం ఆయాల్లా నా దగ్గరకు వచ్చి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల మాయాజాలం గురించి చెప్పడం జరిగింది , అప్పుడు నేను మాట ఇచ్చిన మన ప్రభుత్వం వస్తుంది మీరు ఎవ్వరు అధైర్య పడకండి నేనున్నా అని భరోసా కలిపించినం
మాట ఇచ్చిన విధంగా ఈ నెల చివరికల్లా ప్రభుత్వం ద్వారా సర్వే చూపించి నిజమైన అర్హులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ డబ్బులు అందిస్తా అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వెంనూర్ గ్రామ ప్రజలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో అలసత్వం ప్రదర్శించరాదు

**:కలెక్టర్ పి.ప్రావిణ్య**

**ధాన్యం కొనుగోలు అంశాలపై సమీక్షా సమావేశం.**

**పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్ రైస్ ను వారం రోజుల్లో క్లీయర్ చేయాలి.**

**మిల్లర్లకు గడవు ఇచ్చిన జిల్లా కలెక్టర్**




**హన్మకొండ జోర్దార్ ప్రతినిధి**

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కాంటా వేసి మిల్లులకు తరలించాలని,అలసత్వం వహించరాదని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్స్, వ్యవసాయం,గ్రామీణాభివృద్ధి,ఏకేవి, పౌరసరఫరాలు,సహకార,మార్కెటింగ్ శాఖ అధికారులతో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 2024%-%-25 వానాకాలం ధాన్యం కొనుగోలు,చెల్లింపు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 48 ఐకెపి సెంటర్లు, 109 పిఏసిఎస్ మొత్తం 157 సెంటర్ల ద్వారా వానాకాలం సీజన్‌కు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.31 రైస్ మిల్లులకు కొనుగోలు కేంద్రాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు.జియోట్యాగింగ్ వల్ల రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం అండర్ టేకింగ్ ఇచ్చిన మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ ఉత్వర్వులననుసరించి కొనుగోలు కొనుగోలు కేంద్రం నుండి రైతులప్రక్రియ గురించి సంబంధించిన 10 శాతం బ్యాంక్ గ్యారెంటీ అండర్ టేకింగ్ జరిగిందన్నారు.రైతుల వద్ద నుండి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే అన్‌లోడ్ చేసి రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో త్వరితగతిన అప్‌లోడ్ చేసి సంబంధిత ట్రగ్‌సీట్‌ను కొనుగోలు కేంద్రాలకు పంపాలని సూచించారు. నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు ఏఈవోలు టోకెన్లు అందజేయాలన్నారు.ధాన్యం రవాణా లో ఎలాంటి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు.2023%-%-24 సీజన్‌కు సంబంధించి పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్ రైసును వారం రోజుల్లో క్లీయర్ చేయాలని మిల్లర్లకు సూచించారు.
ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి,డీఆర్డీవో నాగ పద్మజ, డీసీఎస్వో దేవరాయి కొమరయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్,పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఉప్పునూతుల మహేందర్,జిల్లా సహకార అధికారి నీరజ,జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యాసామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

**భూపాల్ పల్లి ప్రతినిధి.**




ఉపాధ్యాయులు ఆయా పాఠశాలలో విద్యార్థుల విద్యాసామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి అన్నారు. మండలములోని కస్తూరిబా పాఠశాల మోడల్ స్కూల్ లను తనిఖీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబర్ నెలలో జరగబోయే నేషనల్ అఛీవ్ మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులను సంసిద్ధులు చేయాలని కోరారు .సకాలంలో సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు.కృత్యా ధార పద్ధతిలో భోధన చేయాలని అంకిత భావం తో పనిచేయాలని అన్నారు.విద్యార్థులకు రుచి కరం అయిన భోజనం అందించాలని కోరారు. కార్యక్రమం లో మహా ముత్తారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్,కే. జి.వి.బి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ షరీఫ్,చైతన్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నర్సంపేట జోర్ధార్ ప్రతినిధి**




నర్సంపేటలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1991-92 సంవత్సరంలో ఏడో తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం నర్సంపేట లోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో తోటి మిత్రులతో గుర్తుచేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. ఉపాధ్యాయులు సురేందర్, సాంబయ్య, కమల, సరోజినీదేవి, రెహమాన్, కర్ణకుమారి, రజాక్,పూర్వ విద్యార్థులు ఆగారపు స్వామి,శ్యామ్, కృష్ణ,యాకయ్య, ప్రవీణ్,నగేష్,అశోక్, శ్రీధర్,రవి, రవీందర్,రాజేందర్,శంకర్, యశోద, కవిత,ఉమా,సరిత,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# నేడు కాళోజీ సోదరుల యాది సభ

**హన్మకొండ జోర్ధార్ ప్రతినిధి**

కాళోజీ సోదరుల యాది సభను బుధవారాం సాయంత్రం 5:30 ని,,లకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ అధ్యక్షతన హన్మకొండలోని వాగ్దేవి డిగ్రీ అండ్ పిజి కళాశాల సెమినార్ హాల్ లో నిర్వహించనున్నట్లు కాళోజీ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ళ రామశాస్త్రి, వి.ఆర్.విద్యార్థి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు స్మారక పురస్కారం సుప్రసిద్ధ దారు శిల్పి మర్రి గోపాల్ రెడ్డి కి,కాళోజీ రామేశ్వర రావు స్మారక పురస్కారం ప్రముఖ ఉర్దూ కవి, పాత్రికేయులు జనాబ్ వహిద్ గుల్షన్ కు ప్రధానం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.ఇదే రోజున ఉదయం 9: 30ని,,లకు నక్కలగుట్ట లోని కాళోజీ విగ్రహం వద్ద కాళోజీ సోదరులకు నివాళి ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ బహదూర్ అలీ,డాక్టర్ నాళేశ్వరం శంకరం,ఎన్.వి.ఎన్ చారి, పొట్లపల్లి శ్రీనివాసరావు,పందిళ్ళ అశోక్ కుమార్,సిరాజుద్దీన్,డాక్టర్ ఆగపాటి రాజకుమార్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.కవులు, రచయితలు సాహిత్య అభిమానులు, కాళోజీ సోదరుల అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



కాళోజీ ఫౌండేషన్, వరంగల్
ఆహ్వానము
కాళోజీ సోదరుల యాది సభ
కాళోజీ సోదరుల స్మారక పురస్కార ప్రదానం
తేది : 13 నవంబర్, 2024 బుధవారం సాయంత్రం 5.30 గంటలకు
వేదిక : వాగ్దేవి డిగ్రీ & పి.జి. కళాశాల సెమినార్ హాల్, కిషన్‌పుర, హనుమకొండ
సభాధ్యక్షులు : డా॥ అంపశయ్య నవీన్, సుప్రసిద్ధ నవలాకారులు, కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత, హితవరి, కాళోజీ ఫౌండేషన్,
కార్యదర్శి నివేదిక : శ్రీ వి.ఆర్. విద్యార్థి, కార్యదర్శి, కాళోజీ ఫౌండేషన్, వరంగల్
వక్తలు : డా॥ మహ్మద్ బహదూర్ అలి, ప్రముఖ ఉర్దూ రచయిత (అంశం: కాళోజీ రామేశ్వరరావు షాద్)
డా॥ నాళేశ్వరం శంకరం, ప్రముఖ కవి తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు (అంశం: పద్మవిభూషణ్ ప్రజాకవి కాళోజీ నారాయణరావు)
అతిథి : డా॥ యన్.వి.యన్ చారి, ఉపాధ్యక్షులు, సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ, వరంగల్
పురస్కారాల గ్రహీతలు: జనాబ్ వహీద్ గుల్షన్, ప్రముఖ ఉర్దూ కవి, పాత్రికేయులు (కాళోజీ రామేశ్వరరావు షాద్ స్మారక పురస్కారం)
శ్రీ మర్రి గోపాల్ రెడ్డి, సుప్రసిద్ధ దారు శిల్పి (కాళోజీ నారాయణరావు స్మారక పురస్కారం)
పురస్కార ప్రదాన నిర్వహణ : శ్రీ పొట్లపల్లి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి, కాళోజీ ఫౌండేషన్, వరంగల్
శ్రీ పందిళ్ళ అశోక్ కుమార్ కోశాధికారి, కాళోజీ ఫౌండేషన్, వరంగల్
జనాబ్ యం.డి. సిరాజుద్దీన్ కార్యవర్గ సభ్యులు, కాళోజీ ఫౌండేషన్, వరంగల్
సమావేశ కర్త : డా॥ ఆగపాటి రాజ్‌కుమార్
నిర్వహణ: కాళోజీ ఫౌండేషన్, వరంగల్
మిత్రమండలి, ప్రణయ్ మిత్రమండలి, తెలంగాణ రచయితల సంఘం, సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ, సృజనలోకం, సారస్వత మిత్రమండలి, సాహితీ సమితి, ఉజ్వల సాహితీ సంస్థల సౌజన్యంతో..
కాళోజీ సోదరుల అభిమానులందరికీ ఇదే మా ఆహ్వానం

## ప్ర(జల) భుత్వ సొమ్ము

1.ప్రభుత్వ సొమ్ము పంచుకొని- పదుగురుతిన చూస్తున్నారు !ప్రజాస్వామ్యమంటున్నారు! 2.సులువుగా సంపాదించు- పథకాలు వేస్తున్నరు! సుఖపడ చూస్తున్నారు !3.దొడ్డిదారిన దోచుకొని- దొరికినంత బరుకుతున్నారు !దొరల్లా తిరుగు తున్నారు! 4.కఠినమైన శిక్ష లేక -అధికారుల అదుపు లేక- అందినంత లాగుతున్నారు !మన రాష్ట్రం మన దేశం- చెప్పుకొనగా గొప్పలు! అవినీతిలో ఆగ్రజులు- ప్రతిభలోన ప్రథములు!! 6.ప్రజల సొమ్ము అనగానే? పిల్లులు, పులులవలె? పొంచి మ్రింగ చూస్తున్నారు !7.పరాయి సొమ్ము చూడగానే? నక్కలు గ్రద్దలవలె? పీక్కు తినజూస్తున్నారు ! 8.నమ్మినోళ్ళసొమ్ముజూడగ- జలగలు ,పాముల వలె ?జంకు లేక జుర్రుతున్నారు ! 9.బ్యాంకుబాకీచెల్లించ-దోమలు ,నల్లుల వలె ?దబాయించ జూస్తన్నరు! 10.ఓటు రాజకీయాలు - వంత పాడు నాయకులు! మంది చూడగా మంతనాలు!11.నాయకులు అంతేనా? నౌకరోల్లు ఇంతేనా? పేదలకై మృదు పలుకులు! పదవులకై ప్రాకు లాటలు! 12.కమిషన్ తీసుకొని -నకిలీ బిల్లు రాసుకొని! పనులు పూర్తి చేయకనే? పట్టినంత గిట్టుతున్నారు!

13.ఆదాయం,అర్హతలు-చదివిన ధ్రువ పత్రములు! సకలాంగులె వికలాంగులై! నకిలీతో నమ్మించడాలు! 14.ముద్రణ ధర ఒకటి- అమ్మకం రేటు మరొక్కటి! దొంగ నోట్లు, లంగరాతలు! భూ కబ్జా బకాసురులు! 15.సభలోన వినసందేశం- చాటుమాటున సంధానం! అపనిందకు లేదు సాక్ష్యం !16.మీటర్, ప్రైవేటుకు- చూచిఅడిగి నోడు లేడు! ఆసుపత్రిలో చేరితే? అందినంత గుంజుతాడు! 17.కాంట్రాక్టు ,గుత్తేదారులు -కల్తీ కక్కుర్తి గాండ్రు! తూనికలు, కొలతలు-తూతూమంత్రగాల్లు!

18.అధికారుల అండ ఉంటే? పాపి కూడా పవిత్రుడే ?తప్పు చేసి జైలుకెళ్లి- జయం నాదని విర్రవీగుడే! 19. పదవికై పార్టీ మారి -పెదవులు మూసి ఉంచుడే ?ప్రమాణ పత్రాన్ని- పదే పదే చించుడే?!20.కులం మతం కూడగట్టి- దేవుని మీద ఒట్లు !ఓట్లతో గెలిచినాక -బోడ మల్లన్న యట్లు! 21.కష్టానికి తగిన కూలి- స్పష్టత కరువైనది! సేవకు తగ్గ జీతం -చెల్లింపు జారుకున్నది! 22.పెట్టుబడి లాభానికి- కట్టడి లేకున్నది! ఆదాయానికి మించి- ఆస్తులు ఎలా ఉన్నవి !23.వృత్తికి, ఉపాధికి- అంతరాలు ఉన్నవి! స్వచ్ఛత, నాణ్యతకు- సరితూగు సరుకు లేదు! 24.మాటలకు చేతలకు- మరిమరీ పొంతన లేదు !నిజాలు నిలుపుకొను- ని భద్దులు కానరారు! 25.వ్యాపారులకు రాయితీలు -ఓటుకై ఉచితాలు! సంపన్నులకు సబ్సిడీలు- ఖజానా చూస్తేఖాళీ ఖాళీ! 26.లంచం ముట్టని వారిని- మంచి అని పొగడరు! ఉచితం ఆశించనోడు -ఊరిలోనే పుట్టలేరు! మన రాష్ట్రం మన దేశం- చెప్పుకొనగా గొప్పలు- అవినీతిలో ఆగ్రజులు- ప్రతిభలోన ప్రథములు!!



***కదుగాయ చందర్ రావు (రోజాపతి)***
***హనుమకొండ జిల్లా***
***9492209024.***

## నేటి కవిత

**తేది:09/07/2021**
**పేరు:కె.ఇ.నిలమంగై**
**కవిత సంఖ్య :428**
**సమూహ సంఖ్య:18**
**అంశం: పదాల కవిత**
**అవకాశాలు,సరిలేరు,సహానుభూతి,మానవత్వం,ఆత్మ స్థైర్యం,ప్రేరణ,పంచుదాం**
**శీర్షిక: అందిద్దాం సాయం**

ఎవరో వస్తారని ఎదురుచూస్తూ కూర్చునేకన్నా వచ్చిన అవకాశాలు అంది పుచ్చుకుంటూ..,

ఆత్మస్థైర్యం అనే ఆయుధాన్ని ధరించి అలసిన మనుషుల మనసులకు ప్రేరణ నందిస్తూ ముందుకు సాగాలి యువతరం. !

వల్లమాలిన ఆభిజాత్యాలనొదిలి మానవత్వ పు పరిమళాలను నలుదిక్కులా ప్రసరింపచేస్తూ అందిద్దాం సాయం నిరంతర చైతన్యశీలులై..!

సహానుభూతి వీవెనలను వీయిస్తూ పంచుదాం ఆత్మన్యూనతకు గురై ఆవేదనకు గురౌతున్న జీవులకు..!

సరిలేరు మనకెవరూ అనే రీతిన మనకు మనమే సాటి అనేలా తరువమ్మలా పరోపకార గుణాన్ని అలవరచుకుందాం..!

పంచభూతాలలా పరోపకార సేవకు సర్వదా సన్నద్ధతను తెలుపుదాం మనుషులం మనీషులమని తెలిసేలా ఆచరిద్దాం అవనమ్మను పులకింపచేద్దాం..!!!!!

**శీర్షిక : చీకటీ చీల్చి చరితలో నిలువు**

జీవనయానంలో నిశీధి నీడలు వెంటాడగా
వేదనతో అగాధపు లోతులో
కూరుకుపోయే అభాగ్యులకు
అవనిపైనున్న అనంతమైన అవకాశాలతో
అద్భుతాలు సృష్టించవచ్చని
చీకట్లను తరిమే పొడిచే పొద్దులా
ఆత్మీయతను పంచుతూ ప్రేరణ నివ్వు..!

ఆగని కాలంతో స్వార్థంతో పరుగెత్తు
మార్కెట్ సమాజంలో
ఇంటింటి తలుపు తట్టి
మానవత్వం మురిసిపోయేలా
పుడమి పులకరించేలా
జాతి మత అంతరాలు చేరిపి సహానుభూతితో సమానతను చాటు..!!

అంతులేని పంతంతో
ఆత్మస్థైర్యం నింపుకొని
వెలుతురును వెతుకుతూ
చీకట్లు చీల్చుతూ
అడుగు ముందుకు వేసి
కలిమిలేమిలందు ఆటు పొట్లనెదిరించి
గమ్యాన్ని చేరి సరిలేరు నీకంటూ చరితలో నిలువు...!!!

***దుప్పటి మొగిలి***
***భూపాలపల్లిజి***
***8466827118***

## బాసర త్రిపుల్ ఐటీ లో ప్రభుత్వం సమగ్రమైన న్యాయ విచారణ చేపట్టాలి

**విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి:**
**బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామ్ నాథ్**

(నిర్మల్ జోర్దార్ ప్రతినిధి)



నిర్మల్ జిల్లా బాసర త్రిపుల్ ఐటీ లో నిరంతరం విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అసలు ఎందుకు ఇలా జరుగుతుందో తెలియాలని,వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన న్యాయ విచారణ చేపట్టాలని బిజెపి సీనియర్ నాయకులు రావుల రామ్ నాథ్ డిమాండ్ చేశారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. బాసర త్రిపుల్ ఐటీ లో పియూసి2 చదువుతున్న పూరి స్వాతి ప్రియా(18) అనే విద్యార్థి ఆదివారం అర్ధరాత్రి హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటనపై రామ్ నాథ్ మాట్లాడుతూ బాసర త్రిబుల్ ఐటీ లో విద్యార్థులు,సిబ్బంది ఉపాధ్యాయులకు సరైన సఖ్యత లేకపోవడం వల్లనే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆయన అన్నారు. కొత్తగా నియామకమైన వైస్ ఛాన్సర్ అక్కడ ఉండకపోవడం, అలాగే విద్యార్థులకు సరైన కౌన్సిలింగ్ ఇవ్వకపోవడంతో ఇలా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి బాసర త్రిబుల్ ఐటీ లో వారం రోజులపాటు అక్కడే ఉండి విద్యార్థుల సమస్యలను తెలుసుకోని పరిష్కరించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినప్పటికీ బాసరలో త్రిబుల్ ఐటీ లో విద్యార్థుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని,వీటిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థిని మృతికి నిరసనగా ఏబీవీపీ నాయకులు విద్యార్థులు నిరసన తెలిపితే,ప్రైవేట్ సిబ్బందితో దాడి చేయించారని,హేయమైనా చర్య అని, ఆయన పరిస్థితి విషమంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు,రాజేశ్వర్ రెడ్డి, అరవింద్,రాచకొండ సాగర్.కే.వెంకటేష్ పాల్గొన్నారు

## గౌడ మృతులకు సంతాపం 5

(హైదరాబాద్ జోర్దార్) ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ లో సర్దార్ పాపన్న ఫ్లెక్స్ కడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన నలుగురు గౌడ బిడ్డలు తాటిపర్రు గ్రామానికి చెందిన బొల్లా వీర్రాజు, మారిశెట్టి మణికంఠ,పామర్తి నాగేంద్ర, కాసగాని కృష్ణ గార్లు మృతికి తెలంగాణ రాష్ట్రంలో సంతాప సభ ఉప్పల్ రింగ్ రోడ్ సర్దార్ సర్వాయి పాపన్న భవనలో పాపన్న సినిమా నిర్మాత,యాక్టర్ పంజాల జైహింద్ గౌడ్, పంజాల శ్రవన్ గౌడ్ గార్లలిలి ఆధ్వర్యంలో రోజు12. ఉదయం 11:30 గంటలకు నిర్వహించి ఘణ నివాళులు అర్పించడం జరిగినది.
ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గౌడ సంఘాల ప్రముఖులు హాజరయ్యారు వీరిలో ముఖ్యంగా గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్, ఉపాధ్యక్షులు ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్, సంయుక్త కార్యదర్శి యల్మకంటి మీరయ్య గౌడ్, రంగరాజు గౌడ్, అంబాల నారాయణ గౌడ్, ఎలికట్టె విజయకుమార్ గౌడ్, మొగిలయ్య గౌడ్, దేశం మహేష్ గౌడ్, పన్యాల మమత గౌడ్, చెండూరు లింగమ్ గౌడ్, ఉడుతల బాలక్రిష్ణ గౌడ్, సారా సాయికుమార్ గౌడ్, ఉపెందర్ గౌడ్ లు పాల్గొని ఘణ నివాళు లు అర్పించారు

## కలెక్టర్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)

నర్సంపేట వరంగల్ జిల్లా వికారాబాద్ కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్న అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అయిన మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ దుండగులను కఠినంగా శిక్షించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ ఈరోజు నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో పత్రిక ప్రకటన ద్వారా అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ దాడిని తీవ్రంగా ఖండిస్తూ విధినిర్మాణంలో ఉన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్ నీ కొంతమంది రైతులు పేరుమీద జరిపిన దాడికి మరియు కొండగల్ డెవలప్మెంట్ అధికారి యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి ఇట్టి విషయంపై వెంటనే స్పందించి దోషులు ఎంతటి వారైనాటికి చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారి అయిన కలెక్టర్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో జిల్లా కలెక్టర్లు జిల్లా మెజిస్ట్రేట్లకు రక్షణ కల్పించాలని అదే విధంగా ప్రభుత్వ



అధికారులకు రక్షణ కల్పించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు వికారాబాద్ కలెక్టర్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## కాంగ్రెస్ ను నమ్మితే మోసపోయినట్లే

**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో**
**ఎమ్మెల్యే పవార్**

ముధోల్ జోర్దార్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ని నమ్మి ఓటస్తే మోసపోయినట్లేనని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. మంగళవారం మహారాష్ట్ర లోని రాటి, నంద, రావణ్ గావ్, మాతూల్ తో పాటు పలు గ్రామాల్లో బిజెపి అభ్యర్థి తరుపున ప్రచారం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఏక కాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు.. కళ్యాణ లక్ష్మి పథకానికి లక్ష రూపాయలతో పాటు పది గ్రాముల బంగారం ఇస్తానని మాటిచ్చిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ఇవ్వకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసారన్నారు. 400 వరకు హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హాయంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. బిజెపి



ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మహారాష్ట్రలో పేద ప్రధానికానికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి అశోక్ రావ్ చోహన్ భోకర్ నియోజకవర్గాన్ని అని రంగాల్లో అభివృద్ధి పరచాలని, ఆయన నాయకత్వాన్ని బలపర్చ లన్నారు. అయన తో పాటు మహారాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు అమర్ బహు రాజుర్ కర్, తాలూకా బిజెపి అధ్యక్షులు గణేష్ పటేల్,బిజెపి నాందేడ్ జిల్లా ఉపాధ్యక్షులు కిషోర్ పాటిల్, నాయకులు దిలీప్ రావ్, స్థానిక నాయకులు మాజీ మున్సిపల్ బి. గంగాధర్, కుంటాల మాజీ ఎంపీపీ రమణ రావ్, వెంగల్ రావ్, తదితరులు ఉన్నారు.

# సర్వే సంగతులు-I

పల్లెటూళ్ళే ప్రగతికి పట్టుగొమ్మలని, గ్రామస్వరాజ్యమే దేశాభివృద్ధికి మూలమని ఎందరో మహానుభావులు ఉద్ఘాటించారు. ఎనిమిది దశాబ్దాల స్వాతంత్ర్య ప్రస్థానం అనంతరం కూడా పల్లెలింకా చచ్చుబడినట్టుగానే కనిపిస్తున్నాయి. రాజకీయ ఆర్థిక సామాజిక విద్య కుల సర్వేలో భాగంగా నేను చేస్తున్న సర్వేలో భాగంగా నా విధుల్లో నేను పనిచేస్తున్న పల్లెటూరిని కొంత భాగమైనా కలెతిరిగే అవకాశం,అన్ని వయస్సుల వారితో ముఖ్యంగా అనుభవజ్ఞులయిన వారితో మాట్లాడే సందర్భం దొరికింది. మనమడిగే ఒక చిన్న ప్రశ్నకు వారిలో పెల్లుబికే నిర్వేదం,
గతకాలాన్ని ప్రస్తుతాన్ని రేపటిని అనుసంధానిస్తూ వారు చెప్పే కాలజ్ఞానం కండ్లముందు కదలాడుతుండడం ప్రభుత్వాల పనితీరుపై ఎవరో రాసిన పుస్తకాన్ని
సమగ్రంగా పఠిస్తున్నట్లుగా తోస్తున్నది. పార్టీలేవయినా ప్రభుత్వాలు పేదరికాన్ని పెంచి పోషిస్తూ ఓట్ల సాగు చేసుకుంటూనే ఉన్నాయన్నది నిజం. పెద్ద పెద్ద అంకెల బడ్జెట్లు, పెద్దక్షరాల పథకాలు క్షేత్రస్థాయికి చేరడం లేదన్నది నిర్వివాదాంశం. తలా కొంతగా అవినీతి చేతులతో పంచుకునే ప్రజాధనం నేటి స్థితిగతులకు ఏకైక కారణమన్న లెక్క కొట్టొచ్చినట్లుగా కనబడుతున్నది. నల్లాలు, సిమెంటు రోడ్లు, మురికి కాలువలు పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ప్రజల ఆరోగ్యం కోసమో కాక పాలక బినామీల కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకేనని తెలియవచ్చింది. ఇన్ని ఫీట్లు అని వేసిన సీసీ రోడ్డు అటుపక్క, ఇటు పక్క రోడ్డు
నిరుపయోగమై, టన్నుల చెత్తను మలినాన్ని పెట్టుకొని దరిద్రానికి దారి చూపుతున్నట్లుగా కనపడుతున్నది. ఇండ్ల పథకాలకు రకరకాల పేర్లు పెట్టుకున్న రకరకాల ప్రభుత్వాలు ఇచ్చిన ఇండ్లు వేళ్లమీదనే లెక్కతేలుతున్నాయి.
ఫించన్లు రాక, ప్రయోజనాలు అందక కొట్టుమిట్టాడుతూ పేపర్ పెన్నూ పట్టుకొని కనపడగానే సారూ! జర నాకు ఇళ్ళు రాయిఁరి, ముసలిదాన్ని ఫించనిప్పియ్యండ్రి అంటూ ఆశాస్వరాలతో అర్థిస్తున్న దీనగాధలు ఇంకా సజీవంగానే ఉన్నాయి. ఇవన్నీ రూపుమాపలేకపోవచ్చు. మరో అర్ధశతాబ్దం పట్టనూవచ్చు. కానీ ఎనిమిది దశాబ్దాలకు సరిపడా ప్రగతి మాత్రం ఎక్కడా ఆచూకీ కనపడలేదు. మెజారిటీ సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి.

నేను కలిసిన నూరు ఇండ్లలో మరీ వృద్ధాప్యం రాకుండానే వితంతువులు అయినవారు అనేకమంది. మూడు పదుల వయస్సు వితంతువులు మిషన్ కుట్టుతూ స్వయం ఉపాధి పొందుతూ పిల్లల్ని ప్రైవేటు ఆంగ్లమాధ్యమాల్లో చదివించడానికి జీవనపోరాటం చేస్తున్నారు. ముప్పై వయసు యువకుల్లో నరాల సమస్యలు, ఆరోగ్య సమస్యలతో ఇంటికే పరిమితమైన వారున్నారు. ఇంజనీరింగ్ చదివి ఉపాధి, ఉద్యోగం, వృత్తి లేని నిస్సహాయులు కనిపించారు. మురికి కాలువలు నిర్లక్ష్యానికి నీడలా నీలుగుతున్నాయి. ఉపాధికోసం పొట్టచేత పట్టుకొని దేశాలు, జిల్లాలు, పొలిమేర దాటిన వాళ్లు కన్పించారు. జిల్లా కేంద్రానికి ఇరవై కిలోమీటర్ల దూరమే ఉన్నా మూడువైపుల నుండి ఉన్న రోడ్డు దాటి ఆ ఊరు చేరుకోవడం ఒక బాహుబలి యుద్ధంగానే ఉన్నది. ఎక్కడో ఒక మారుమూల పల్లెకు చేరినంత ప్రయాణ ప్రయాస. ఆ ఊరు రహదారి అసౌకర్యంగా ఉండడం వల్లనేమో చదువుకున్న యువకులు ఆటో నడుపుతున్న వాళ్ళు అధికంగానే ఉన్నారు. ఇదంతా ఒక కోణం.

పల్లె తల్లివంటిది అన్నట్లుగానే స్వచ్ఛత, మలినం లేని మనసులు.
సంస్కారానికి కొదువలేదు. వయసుతో నిమిత్తం లేకుండా మర్యాదగా పలకరించే సభ్యత. వారు బడిలో నేర్చుకున్నవేం కాదు. కూర్చోమని కుర్చీలేయడం, ఎండ కొడుతుందని నీళ్ళివ్వడం, ఆవుపాలున్నయి మనయే అంటూ అందించడం.
ఇంటింటికీ జామచెట్లు పెద్ద వృక్షాలుగా నిలుచున్నై. పండ్లు రాలి ముగ్గేసినట్లుగా వాకిళ్ళు. పక్కింటోల్లు లేకుంటే ఆరాటంతో ఫోన్ చేయడం. రేపు ఎట్లాగైనా
రప్పిస్తాం, రాయాలె సారూ అంటూ అభ్యర్థన. డెబ్బయి దాటినా ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ధిపొందని బడుగు, బలహీన వర్గాలయినా, మరి గొప్పస్థితిలో లేకున్నా ఎలాంటివి ఆశించకుండా మాకెందుకు సారు. మా బతుకు మేం బతుకుతాం అంటూ ఆత్మవిశ్వాసంతో ధృడంగా పలికిన గొంతులు కొన్ని. ఆధార్ కార్డులతో
సహా సమాచారమంతా ప్రోగేసుకొని సిద్ధంగా ఉన్న జనాలే ఎక్కువ. ఇది నాలుగురోజుల పాఠ్యాంశం. మరిన్ని రోజుల్లో మరెన్ని అధ్యాయాలుంటాయో చూద్దాం. యాంత్రికత అలవాటైన నా నిశ్చల మనసులో ఆలోచనల ప్రకంపనలు.
బుద్ధుడేదో బాహ్యప్రపంచాన్ని, బాధను చూస్తున్నట్టు. మరిన్ని సంగతులతో మళ్ళీ కలుద్దాం!

**దాసరి శ్రీధర్**
LFLHM
**కరీంనగర్**

# భక్తుల కొంగు బంగారం బుగులోని వెంకన్న జాతం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం లోని తిరుమలగిరి గ్రామ శివారు గుట్టల లో వెలసిన బుగులోని వెంకన్న జాతర భక్తులకు కొంగు బంగారం గా మారింది.ప్రకృతి రమణీయత ఉట్టి పడే పాండవుల గుట్టల పక్కన గుట్ట మీద వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్నారు.ప్రతీ సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భముగా జాతర అయిదు రోజుల పాటు నిర్వహిస్తారు.ఈ జాతరకి ఘనమయిన చరిత్ర వున్నట్లు చారిత్రక ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి.సుమారు 700 యేళ్ల క్రితం బుగులయ అనే వ్యక్తి ఈ గుట్టల లో సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ని చూసినారని వారిని చూసి బుగులు చెంధినారని చెబుతారు.ఈ జాతర లో ఏనుగు బండ్ల మీద దేవుడి ని ఊరేగింపుగా తీసుకు పోవడం ఆనవాయితి.వేంక,గుంర్ర ంఏనుగు రూపాలలో బండ్లు కట్టి తిరుగుతారు. జయశ%శీ%కర్ భూపాలపల్లి జిల్లా లోని వివిధ మండలాలు,గ్రామాల నులుమూలల నుండి కాక ములుగు జిల్లా,హన్మ కొండజిల్లా,వరంగల్ జిల్లా,కరీంనగర్,పెద్దపల్లి,జిల్లాల నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామి వారిని ధర్శించుకుంటారు.కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం గా,మహిమలు గల స్వామి గా భక్తులు కొలుస్తారు.నవంబరు 14 నుండి 18వ తేది వరకు అయిదు రోజుల పాటు జాతర అంగ రంగ వైభవముగ జరగనుంది.ఇక్కడి వాతావరణం పచ్చని చెట్లు,సొయగాల మధ్య అలరాడుతూ వుంటుంది.భూపాలపల్లి డిపో నుండి,పరకాల డిపో నుండి బస్ లు ప్రయాణీకులను జాతర కి తీసుకుపోతాయి.జాతర కి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ నెల 14 న తిరుమలగిరి నుండి వంశ అర్చకులు కుర్మాచలము వెంకటేష్లర్లు ఇంటి నుండి స్వామి వారి విగ్రహమూలను ఊరేగింపు గా మేళ తాళాలు మధ్య అంగ రంగ వైభవం గా గుట్ట మీదికి చేర్చుతారు.గుట్ట మీద గల గండ దీపం లో నూనె పోసి వెలిగించి జాతర ప్రారంభం అవుతుంది. 15న స్వామి వారికి అభిషేకం,దర్శనం కార్యక్రమాలు.16న స్వామి వారి నిత్య పూజలు కల్యాణం,గుర్రపు,ఏనుగు బండ్ల తిరుగుడు, మొక్కుల చెల్లింపు నిర్వహిస్తారు.17,18 న స్వామి వారికి ప్రత్యేక అభిషేకం జాతర పంచామృత అభిషేకం తో 18 ఊరేగింపు తో జాతర ముగుస్తుంది. మళ్లీ దేవతా విగ్రహాలను ఊరేగింపు గా అర్చకుల ఇంటికి చేర్చు తారు. పోలీసు శాఖ కూడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టు దిట్ట మయిన చర్యలు చేపట్టింది. నిబంధనలు పాటిస్తూనే భక్తులు జాతరను విజయవంతం చేయాలని,ఆలయ కమిటి భక్తులకు ఎలాంటి అసౌకర్యములు కలగ కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి.ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించి బందో బస్తు ఏర్పాట్ల మీద దృష్టి పెట్టడం జరిగింది ఎలాంటి అవాంచనీయ సంగటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.జాతరను విజయ వంతం చేద్దాం.బుగులోని వెంకన్న సన్నిధిలో తరించుదాం.



**కామిడి సతీష్ రెడ్డీ**
**జయశంకర్ భూపాలపల్లి**
**జిల్లా.9848445134..**
**(.నవంబర్ 14 నుండి 18 వరకు**
**బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి**
**జాతర బ్రహ్మోత్సవాలు**
**సంధర్బముగా)**

# కులగణన సర్వే గడువు పొడిగించాలి:డిటిఎఫ్.

**హైదరాబాద్ జోహార్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వే చేయడంలో ఎన్యుమరెటర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున నిర్ణీత సమయంలో పూర్తయ్యే అవకాశం లేనందున గడువును పొడిగించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఒక్కొక్క కుటుంబానికి 75 అంశాలతో కూడిన ప్రశ్నావళికి సమాచారం సేకరించడానికి చాలా సమయం పడుతున్నదని, అదేవిధంగా సరైన ప్రచారం లేని కారణంగా కుటుంబాల యజమానులు ఇండ్లలో అందుబాటులో ఉండడం లేదని,ఉన్నా కూడా కొందరు సరిగా స్పందించడం లేదని,మధ్యాహ్నం,సాయంత్రం వేళలో సర్వే చేయడంలో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతునందున,ఉదయం పూట సర్వే చేసేట్లు చర్యలు చేపట్టాలని అదేవిధంగా ఎన్యుమరెటర్ల సంఖ్యను పెంచి,ఇండ్ల సంఖ్యను తగ్గించాలని కోరారు.

# స్ఫూర్తి మానసిక దివ్యాంగులకు పాఠశాలకు ఆర్థిక సాయం

**పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి**

ట్.జి.న.ప్.డ్.సి.ల్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీ వరుణ్ రెడ్డి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ /%u+చీూణజూ% గారు అందరు విద్యుత్ ఉద్యోగుల సహాయ సహకారాలతో %u+చీూణజూ% చారిటబుల్ ట్రస్ట్ అని ట్రస్ట్ ను తెరిచి ప్రతి నెల ఫండ్ ను కంపెనీ లో జమ చేసి వాటి నుండి శారీరక వైకల్యం , మానసిక అనారోగ్యం తో బాధపడుతున్న పిల్లలకు అందించాలనే సదుద్దేశం తో సేవ కార్యక్రమం లో ప్రోత్సహించాలని విద్యుత్ ఉద్యోగుల్ని భాగస్వామ్యం చేశారు.
దాని లో భాగంగా ది:12 .11 .2024 సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ బి.



సుదర్శనం గారి ఆద్వర్యం లో స్ఫూర్తి మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం పెద్దపల్లి నిర్వహకులకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారి ఆదేశాల ప్రకారం మేరకు ఇరవై వేలు రూపాయలు చెక్కు ద్వారా ఆర్థిక సాయం చేయటం జరిగింది . విద్యుత్ ఉద్యోగుల తమ నేలవారి జీతాలనుండి విరళంగా ఇస్తున్నందుకు %ూ.వ% గారు కృతజ్ఞతలు తెలియ చేసారు

# దోషులను కఠినంగా శిక్షించాలి

**ముధోల్ తహసీల్దార్ శ్రీకాంత్**

**ముధోల్ జోర్ధార్ ప్రతినిధి**

వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఫార్మా వి లేజీకి ఎంపిక చేసిన గ్రామాలలో సోమవారం ప్రజాభిప్రాయానికి వెళ్లిన కలెక్టర్, తహసీల్దార్, రెవెన్యూ ఉద్యోగుల పైన దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ముధోల్ తహసిల్దార్ శ్రీ కాంత్ డిమాండ్ చేశారు. మంగళవా రం ముధోల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ ఉ ద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ



సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో భాగంగా గ్రామసభకు వెళ్లిన కలెక్ట ర్, సిబ్బంది పై దాడి చేయడం ఎంతవ రకు సబబని ప్రశ్నించారు. నిందితుల ను వెంటనే కఠినంగా శిక్షించాలని డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విఠల్, జూనియర్ అసిస్టెంట్లు నరేష్, నవీన్, విఆర్ఏ సాయినాథ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం నర్సంపేట నియోజకవర్గ కార్యదర్శిగా రాయరాకుల వీరన్న నియామకం

**నర్సంపేట జోర్ధార్ ప్రతినిధి**

నర్సంపేట ఉద్యమకారుల ఫోరం నర్సంపేట డివిజన్ కార్యదర్శిగా నర్సంపేట పట్టణంలోని ద్వారకపేటకు చెందిన రాయరాకుల వీరన్నను
రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నియమించడం జరిగినది. ఈ సందర్భం గా వీరన్న మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న ఉద్యమ కారుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని,ఈ అవకాశం కల్పించిన నాయకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# నేరాల నియంత్రణకు పోలిస్ కార్డన్ సెర్చ్

**(జోర్దార్ ప్రతినిధి హనుమకొండ)**

వరంగల్ పోలస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో మంగళవారం సాయంత్రం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి మాట్లాడుతూ



యువత గంజాయి,మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఎసిపి దేవేందర్ రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, హనుమకొండ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్, ఎస్సైలు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



**తానూర్ లో ఆపార ఆస్తి నష్టం**





**ముధోల్ జోర్ధార్ ప్రతినిధి**

మండల కేంద్రమైన తానూర్ లో మంగళం సాయంత్రం గ్రామానికి చెందిన పవార్ వందన, పవార్ వందన అనే ఇద్దరు మహిళలకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ దగ్ధం అయింది. స్థానికులు తెలిపిన వివరాల సాయంత్రం వేళ ఇంటి నుంచి మంటలు చెలరెగటంతో గమనించిన కాలనీ వాసులు స్థానికులు అక్కడి వెళ్లి చూడగా మంటలు చెలరెగి ఇల్లు కాలుతుంది. ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రమాదవశాత్తు ఇంట్లో మంటలు చెలరెగడంతో స్థానికులు మంటలు ఆర్పించారు. ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ కు మంటలు తలిగి లికెజ్ అవ్వడం తో గమనించిన స్థానికులు గ్యాస్ ఏజెన్సీ వారికి సమాచారం అందించగా హుటాహుటిన సిబ్బంది అక్కడి వచ్చి బయటకు తీశారు. దింతో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల సాయంతో మంటలు ఆర్పించారు. ఇంట్లో ఉన్న ఆహారపు ధాన్యాలు,బట్టలు, సామాగ్రి బిర్వాలోని ఉన్నదంత కాలి బూడిద అయింది. భైంసా అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించగా హుటాహుటిన సంఘటన చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సమాచారం తెలుసుకున్న తానూర్ తహశీల్దార్ లింగమూర్తి ఘటన స్థలానికి వేల్లి దగ్ధం అయిన ఇంటిని పరిశీలించారు. ప్రభుత్వం తరుపున సాయం అందిస్తామని బాధిత మహిళలకు తెలిపారు.